ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 01, జూలై 2023

## ప్రమాద బాధితుడు ప్రవీణ్‌కు కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ చేయూత

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 1:** ఇటీవల ప్రమాదానికి గురై నడవలేని స్థితిలో ఉన్న అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్‌కి చెందిన దుప్తల ప్రవీణ్ కుమార్‌కు లోకల్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ చేయూత అందించారు. ఇయ్యాల తన వంతు సాయంగా నిత్యావసర వస్తువులతో పాటు వాకింగ్ హ్యాండ్ స్టిక్ అందజేశారు. దీంతో పాటు వారి పిల్లలకు చదువులకు కావల్సిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ లవంగు ఆంజనేయులు, రంగు సతీష్ గౌడ్, మహేష్ ముదిరాజ్, పాక నర్సింగ్ గంగపుత్ర, వంజరి నాగరాజు, సంతోష్ చారి, రమేష్, సునీల్ తదితరులు ఉన్నారు..






తెలంగాణ బీజేపీలో సరికొత్త జోష్.. మోదీ సభ కోసం దూకుడుగా ఏర్పాట్లు.. 2



పేద ప్రజలకు గుడ్ న్యూస్.. తెలంగాణలో ఇకపై ఫ్రీగా 134 వైద్య పరీక్షలు 2



సెప్టెంబర్ నాటికి హైదరాబాద్‌లో వంద శాతం సివరేజ్ ట్రీట్‌మెంట్: మంత్రి కేటీఆర్ 2



అంబర్ పేట క్యాంప్ ఆఫీస్ వద్ద లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

# అక్షరాల 10 కోట్ల 26 లక్షల రూపాయలు

### నాలుగున్నర ఏండ్లలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక చేయూత

### వీలైనంత త్వరగా అందించేందుకు ప్రత్యేక చర్యలు

### క్యాంపు ఆఫీసులో అందుబాటులో స్పెషల్ సెల్

### లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయాల్టీ న్యూస్, అంబర్ పేట, జూలై 1:** పేద, మధ్యతరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తోందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెప్పారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి దాదాపు నాలుగున్నర ఏండ్ల కాలంలో మొత్తం రూ.10 కోట్ల 20 లక్షల ఆర్థిక చేయూత అందించామని తెలిపారు.

అందులో 1586 మంది లబ్ధిదారులకు 8కోట్ల 40 లక్షల 80 వేలు కాగా.. 122 మంది ఎల్‌ఓసి లబ్ధిదారులకు రూ. రెండు కోట్ల 80 లక్షల 78 వేల ఆర్థిక సాయం అందజేశామని తెలిపారు . ఇయ్యాల శనివారం గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 3 లక్షల 25 వేల విలువ గల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై దవఖానల్లో చికిత్స పొందిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి గోల్నాక తులసి నగర్ కాలనీలోని తన ఆఫీసు అధికారులు దగ్గరుండి అన్ని వివరాలు తీసుకొని సులువుగా నమోదు పూర్తి చేస్తున్నారని చెప్పారు .ఎప్పటికప్పుడు సీఎం కార్యాలయం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ వీలైనంత త్వరగా బాధితులకు చెక్కుల అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రేమ్ నగర్‌లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్‌తో కలసి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు

# అంబర్‌పేట డివిజన్‌లో ఎమ్మెల్యే కాలేరు మార్నింగ్ వాక్

### లోకల్ ప్రాబ్లమ్స్ పై ఆరా

**ఇయాల్టీ న్యూస్, అంబర్ పేట, జూలై 1:** అంబర్ పేట డివిజన్ లో ఇయ్యాల పొద్దుగాల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మార్నింగ్ వాక్ చేపట్టారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. లోకల్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి ప్రేమ్ నగర్ బస్తీల్లో ఆయన ఇంటింటికీ తిరుగుతూ యోగ క్షేమాలు అరుసుకోవడంతో పాటు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్య, లోవాటర్ ప్రెషర్, రోడ్ల సమస్యలను స్థానికులు ప్రస్తావించగా వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో పాటు ప్రేమ్ నగర్ సమగ్ర ప్రణాళిక రూపొందించి సమస్యలను పరిష్కరించాలన్నారు.అవసరమైన చోట్ల వెంటనే కొత్త డ్రైనేజీ పైప్ లైన్లు, సీసీ రోడ్లు వేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉదయం 9 గంటల లోపు ఉద్యోగాలకు వెళ్లే వారు వారి వారి బస్తీలలో కాలనీలలో ఉన్న సమస్యలను, తెలుసుకోవాలన్న ఉద్దేశంతో మార్నింగ్ వాక్ లో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటుమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు, అంబర్ పెట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామారావు యాదవ్, రాజ్ గోపాల్ నాయుడు, మహేష్ ముదిరాజ్, సాయి, రూబీ, సంతోష్ చారి, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.



ప్రేమ్ నగర్‌లో పబ్లిక్ మంచి చెడులను అర్సుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు

## ఆటో డ్రైవర్ హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 1:** పాత కక్షల నేపథ్యంలో ఓ ఆటో డ్రైవర్ పై బండరాయితో మోదీ హత్యకు పాల్పడ్డ నిందితుడిని అంబర్ పేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్ స్పెక్టర్ డి.అశోక్ చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.



నిందితుడు నబీ

అంబర్ పేట బాపునగర్ కు చెందిన జాకీర్ హుస్సేన్ (40) ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు.. కాగా గత గురువారం రాత్రి ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాలేదు. అతని సోదరుడు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు . అయితే నిన్న శుక్రవారం ఉదయం పాలిటెక్నిక్ కాలేజ్ బస్ స్టాప్ సమీపంలో జాకీర్ నిర్జీవంగా పడి ఉన్నాడు. స్థానికుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించగా ఎవరో బండరాయితో మోది హత్య చేసినట్లుగా దర్యాప్తులో తేలింది. మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు లో భాగంగా హత్య కేసులో అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ నబీ (27) నిందితుడిని గుర్తించారు. తన సోదరితో జాకీర్ హుస్సేన్ అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో మొన్న రాత్రి జాకీర్ హుస్సేన్ ని బండ రాయితో మోది హత్య చేసినట్లు విచారణలో తేలింది. ఇయ్యాల నిందితుడుని పోలీసులు కోర్టుకు రిమాండ్ చేశారు.



## సొంత ఖర్చుతో బోరు వేయించిన ఎమ్మెల్యే..

### హర్షం వ్యక్తం చేసిన స్థానికులు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 1:** కాచిగూడ డివిజన్ కాశిరాం జీరా లైన్లోని బసంత్ కాలనీలో ఉన్న బోరు మోటర్ పాడైపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్న బస్తీ వాసుల విన్నపం మేరకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేవ్ తన స్వంత ఖర్చుతో ఇయ్యాల మోర్ వేయించారు. అడిగిన వెంటనే స్పందించి సొంత ఖర్చుతో బోరు మోటరు వేయించినందుకు బస్తీ వాసులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు కాచిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భీష్మ దేవ్ గారు బోరు మోటరు పనులను దగ్గరుండి పరిశీలించారు.

## జూన్ నెల జీఎస్టీ వసూళ్ల వివరాలు వెల్లడించిన కేంద్రం..

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూలై 1:** జూన్ నెల జీఎస్టీ వసూళ్ల వివరాలను కేంద్రం నేడు వెల్లడించింది. గత నెలలో వసూలైన జీఎస్టీ రూ.1,61,497 కోట్లు అని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇందులో కేంద్ర జీఎస్టీ రూ.31,013 కోట్లు అని, రాష్ట్ర జీఎస్టీ రూ.38,292 కోట్లు అని వివరించింది. సరుకు దిగుమతులపై సుంకం రూ.39,035 కోట్లతో కలిపి సమీకృత జీఎస్టీ వసూళ్లు రూ.80,292 కోట్లు, సెస్ రూ.11,900 కోట్లు (సరుకు దిగుమతులపై వసూలైన రూ.1,028 కోట్లతో కలిపి) అని పేర్కొంది. తేడాది జూన్ తో పోల్చితే ఈ జూన్ లో వసూలైన జీఎస్టీ 12 శాతం అధికం. అదే సమయంలో గతేడాది జూన్ తో పోల్చితే ఈ జూన్ లో దేశీయ ఆర్థిక లావాదేవీల్లో 18 శాతం వృద్ధి నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది. ఇక, జీఎస్టీ వసూళ్లు ఓ నెలలో రూ.1.60 లక్షల కోట్ల మార్కు దాటడం ఇది నాలుగోసారి.




## విద్యార్థులకు హైదరాబాద్ మెట్రో గుడ్‌న్యూస్.. ఇకపై 20 ట్రిప్పుల ఛార్జ్‌తో..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:** విద్యార్థులకు హైదరాబాద్ మెట్రో గుడ్ న్యూస్ అందించింది. జూలై 1వ తేదీ నుంచి మెట్రో రైలులో స్టూడెంట్ పాస్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. 20 ట్రిప్పుల ఛార్జ్‌తో నగరంలోని ఏ ప్రాంతం నుంచైనా ఏ ప్రాంతానికి 30 ట్రిప్పుల ప్రయాణించే అవకాశాన్ని కల్పించింది. ఈ స్టూడెంట్ పాస్ వ్యాలిడిటీ 30 రోజులుగా నిర్ణయించింది. ఇందుకోసం విద్యార్థులు సరికొత్త స్మార్ట్ కార్డును తీసుకోవాలని సూచించింది.ఇక ఈ స్మార్ట్ కార్డులను జేఎన్టీయూ, ఎస్.ఆర్ నగర్, అమీర్‌పేట, విక్టోరియా మెమోరియల్, దిల్‌సుఖ్ నగర్, నారాయణగూడ, నాగోల్, పరేడ్ గ్రౌండ్స్, బేగంపేట్, రాయ్ దుర్గ్ మెట్రో స్టేషన్లలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య తీసుకోవచ్చునని తెలిపింది. ఈ స్టూడెంట్ పాస్ ఆఫర్ 9 నెలలు అందుబాటులో ఉంటుంది. 2023 జూలై 1 నుంచి 2024 మార్చి 31 వరకు ఈ స్టూడెంట్ పాస్ ఆఫర్‌ను విద్యార్థులు వినియోగించుకోవచ్చు. ఒక్కో విద్యార్థికి ఒక స్మార్ట్ కార్డ్ మాత్రమే జారీ చేయబడుతుందని స్పష్టం చేసింది మెట్రో సంస్థ. 1998, ఏప్రిల్ 1 తర్వాత జన్మించిన విద్యార్థులు ఈ పాస్‌కు అర్హులని పేర్కొంది. కాగా, విద్యార్థులు ఈ ఆఫర్ సద్వినియోగం చేసుకోవాలని మెట్రో సంస్థ ఎండీ ప్రకటించారు.



## రాష్ట్ర మేదరి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పిల్లి నరహరి

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 1:** తెలంగాణ రాష్ట్ర మేదరి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పిల్లి నరహరి నియమితులైయ్యారు.

ఈ సందర్భంగా అంబర్ పేట మేదరి సంఘం హాల్లో ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పిల్లి నరహరి మాట్లాడుతూ..మేదరుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి రామ్ కుమార్, రామకృష్ణ , కోటి సూర్యప్రకాష్,జి. శ్రీధర్ తదితరులు ఉన్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

జనరల్ న్యూస్ | శనివారం 01, జూలై 2023 | 02


# రాహుల్ వచ్చే టైంలో...రాజకీయ రగడ..
# కాకరేపుతున్న ఖమ్మం పాలిటిక్స్..?



**ఇయ్యాల్టి న్యూస్, ఖమ్మం, జూలై 1:** ఖమ్మం వేదికగా రేపు 2న జరిగే కాంగ్రెస్ బహిరంగ సభలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తం పార్టీలోకి చేరనున్నారు. రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొనే సభ జరగడానికి ఇంకా ఒక్క రోజే మిగిలి ఉన్న తరుణంలో ఖమ్మంలో రాజకీయ సెగలు మొదలయ్యాయి. స్థానిక లీడర్లు అయిన పొంగులేటి-మంత్రి అజయ్ వర్గాల మధ్య వాతావారణం హీటెక్కుతోంది. ఒకరిపై మరొకరు 'సై అంటే సైసై' అంటున్నారు. అక్కడితో ఆగక లేఖాస్త్రాలు, పోస్టర్లతో పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. ఇదిలా కొనసాగుతుండగానే పొంగులేటి అనుచరులైన డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, చీకటి కార్తిక్‌లకు మంత్రి అజయ్ వర్గం వార్నింగ్ ఇచ్చారు. 'మంత్రిపై చిల్లర కామెంట్లు చేసినవాళ్లు క్షమాపణ చెప్పాలని, కాళ్లపై పడి క్షమాపణలు చెప్పాలని లేదంటే శవాలు కూడా దొరకవంటూ' వార్నింగ్ ఇచ్చారు.

కాగా, తన అనుచరులకు వస్తున్న వార్నింగ్‌లపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. 'నా అనుచరులను చంపుతామని బెదిరిస్తున్నారు. వార్నింగులకు భయపడేది లేదు. వచ్చే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారు' అని పొంగులేటి పేర్కొన్నారు. ఇక రేపు ఖమ్మం వేదికగా జరగబోయే కాంగ్రెస్ సభలో రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

## తెలంగాణ బీజేపీలో సరికొత్త జోష్..
# మోదీ సభ కోసం
# దూకుడుగా ఏర్పాట్లు..



**ఇయ్యాల్టి న్యూస్, కాజీపేట, జూలై 1:**
తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రానున్నారు. కాజీపేటలో ఏర్పాటు చేయనున్న వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ పీరియాడిక్ ఓవర్‌హాలింగ్ (పీఓహెచ్) వర్క్‌షాప్, మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం జరిగే వరంగల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 8న తెలంగాణలో పర్యటించనున్నట్లు రాష్ట్ర బీజేపీ ఒక ప్రకటనలో తెలిపింది. హన్మకొండ జిల్లా కాజీపేటలో రైల్వే వ్యాగన్ ఓవర్‌హాలింగ్ కేంద్రానికి, వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. శంకుస్థాపన తర్వాత వరంగల్‌లో బీజేపీ రాష్ట్ర నాయకులు ఏర్పాటు చేసి భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. ఇందుకోసం బీజేపీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణలో పార్టీలో అంతర్గత కుమ్ములాటల నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీని బలోపేతం చేయడంపై పార్టీ సీనియర్ నేతలతో ప్రధాని మోదీ కొద్దిసేపు సంభాషించి, వారికి దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది. బీజేపీ మహా జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా నాగర్‌కర్నూల్‌లో జరిగిన బహిరంగ సభలో జూన్ 25న నడ్డా రాష్ట్ర పర్యటనకు వెళ్లిన వారం రోజుల్లోనే మోదీ పర్యటన జరుగుతోంది. రాష్ట్రంలోని పార్టీకి చెందిన కొందరు సీనియర్ నాయకుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో కూడా ప్రధాని పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

రాష్ట్ర నాయకత్వంలో ఎలాంటి మార్పులు ఉండవని పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికకే స్పష్టం చేసినప్పటికీ రాష్ట్ర కార్యవర్గంలో వాస్తుపరంగా మార్పులు చేసి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలకు కొత్త బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందన్న ఊహాగానాలు కొనసాగాయి..నడ్డా, కేంద్ర మంత్రి అమిత్‌షాలతో జరిగిన సమావేశంలో తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి కూడా హాజరై తమ సమస్యలపై చర్చించేందుకు ఈ ఇద్దరు నేతలను పార్టీ అధిష్టానం గత వారం ఢిల్లీకి పిలిపించిన సంగతి తెలిసిందే.

ప్రధానమంత్రి బహిరంగ సభకు భారీ సంఖ్యలో జనాన్ని సమీకరించాలని బీజేపీ రాష్ట్ర నేతలు నిర్ణయించారు. ప్రధాని మోదీ వరంగల్‌కు రావడం ఇదే తొలిసారి. దీంతో వరంగల్‌తో పాటు ఖమ్మం జిల్లాల నుంచి కూడా ప్రజలను సమీకరించి బహిరంగ సభను గ్రాండ్‌గా సక్సెస్ చేసేందుకు పార్టీ నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.



## రెయిన్ అలర్ట్.. ఐదు రోజుల పాటు భారీ వర్షాలు..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:** హైదరాబాద్‌లో వచ్చే ఐదు రోజుల పాటు వాతావరణం మేఘావృతమై ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడన ద్రోణి ప్రభావంతో నగరంలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. తెలంగాణలో 2023 జులై 01, 02న వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని తెలిపారు. కొన్ని జిల్లాల్లో పిడుగులు కూడా పడే అవకాశం ఉందని చెప్పారు. కాబట్టి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. 2023 జులై 4, 5 మంగళ, బుధవారాల్లో తెలంగాణలోని కొన్నిచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# పేద ప్రజలకు గుడ్ న్యూస్..
## తెలంగాణలో ఇకపై ఫ్రీగా 134 వైద్య పరీక్షలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:**
తెలంగాణలో వైద్య వ్యవస్థ నిజంగా గొప్ప స్థాయిలో ఉందన్నది ప్రజల నుంచి వినిపిస్తున్న మాట. ఇందులో ప్రస్తుత వైద్యారాగ్య శాఖ మంత్రి హరీశ్ రావుకు సింహం భాగం పాత్ర దక్కుతుంది. గత హెల్త్ మినిస్టర్ ఈటలకు కూడా కొంత క్రెడిట్ ఇవ్వాల్సిందే. బస్తీ దవాఖాలు, అర్బర్ హెల్త్ సెంటర్లు, పెద్ద ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం పేద ప్రజలకు అందిస్తున్నారు ప్రవేట్ ఆస్పత్రులకు వెళ్తే.. లక్షలు పోయాల్సిన శస్త్రచికిత్సలను కూడా సర్కారీ దవాఖానాల్లో ఉచితంగా చేస్తున్నారు. అంతేకాదు వివిధ రకాలు పరీక్షలు సైతం ఉచితంగానే చేస్తున్నారు. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా 134 ఫ్రీ మెడికల్ టెస్టులు తెలంగాణ సర్కార్ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ వైద్య పరీక్షలను మినిస్టర్ హరీశ్‌రావు వర్చువల్‌గా స్టార్ట్ చేశారు.

తెలంగాణ డయాగ్నొస్టిక్స్ ద్వారా ఇప్పటివరకు 54 పరిక్షలు ఫ్రీగా చేసేవారు. తాజాగా 134 వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకొచ్చారు. డాక్టర్ సూచించిన టెస్టులకు శాంపిల్స్ ఇచ్చిన తర్వాత.. వాటి రిపోర్టులను రిపోర్టులను పేషెంట్, డాక్టర్ల సెల్ ఫోన్‌కు పంపిస్తారు. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో టిఫా స్కాన్, 2డి-ఎకో రేడియాలజీ ల్యాబ్‌లను కూడా ప్రవేశపెట్టారు. అంతేకాదు రాష్ట్ర వ్యాప్తంగా 16



రేడియాలజీ సెంటర్లు, 8 డయాగ్నొస్టిక్స్ సెంటర్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా వైద్యులను మంత్రి హరీశ్ ప్రశంసించారు.

కరోనా సమయంలో సర్కారీ దవాఖానాల్లోని డాక్టర్లు చాలా కష్టపడ్డారని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయి ఆస్పత్రులకు దీటుగా మార్చి.. రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మార్చారని అభినందించారు. గతంలో గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో 30శాతం ప్రసవాలు జరిగితే.. ఇప్పుడు 70శాతం అవుతున్నాయని హరీశ్ రావు తెలిపారు. పేద ప్రజలకు నిమ్స్‌లో అత్యాధునిక వైద్యం అందిస్తున్నట్లు వివరించారు.



## సెప్టెంబర్ నాటికి హైదరాబాద్‌లో వంద శాతం సివరేజ్ ట్రీట్‌మెంట్: మంత్రి కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:**
ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం సివరేజ్ ట్రీట్‌మెంట్ చేస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. మురుగునీటిని శుద్ధిచేసేలా ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పారు. రూ.3,866 కోట్లతో 31 మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు. రంగారెడ్డి జిల్లా కోకాపేటలో రూ.66.16 కోట్ల వ్యయంతో 15 ఎంఎల్డీల సామర్థ్యంతో నిర్మించిన మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్టీపీల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

దేశంలోనే వంద శాతం మురుగు శుద్ధి చేసే తొలి నగరంగా హైదరాబాద్‌ను నిలపాలన్న లక్ష్యంలో భాగంగా నూతన మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా, నిర్మాణ పనులు పూర్తయిన చోట ఒక్కొక్కటిగా అందుబాటులోకి తీసుకువస్తున్నారు. మూడు ప్యాకేజీల్లో రూ.3866.41 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 31 ఎస్టీపీల పనుల్లో కోకాపేట ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. దీంతో దానిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇక 7 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నిర్మించిన దుర్గం చెరువు ఎస్టీపీ ట్రయల్ రన్ విజయవంతమయింది.



## ఖబరస్థాన్ ఏర్పాటుతో నెరవేరిన దశాబ్దాల కల : మంత్రి తలసాని

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:**
నగరంలోని బేగంపేట ప్రాంతంలో మైనార్టీలకు ఖబరస్థాన్ ఏర్పాటుతో దశాబ్దాల కల నెరవేరిందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇయ్యాల శనివారం బేగంపేటలోని ఓల్ట్ కస్టమ్ బస్తీలో ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న ఖబరస్థాన్ పనులను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖబరస్థాన్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.3 కోట్లను మంజూరు చేసిందన్నారు. మనిషి మరణిస్తే ఖననం చేసేందుకు స్థలం లేకపోవడం అత్యంత దయనీయమన్నారు. ఖబరస్థాన్ లేకపోవడం వల్ల చనిపోయిన వారి అంత్యక్రియలు (ఖననం) ఎక్కడ నిర్వహించాలో తెలియని పరిస్థితి ఉండేదని పేర్కొ న్నారు. ఐదు దశాబ్దాలుగా స్థానికులు ప్రభుత్వాలను, ప్రజాప్రతినిధులను ఖబరస్థాన్‌కు స్థలం కేటాయించాలని కోరినా పట్టించుకోలేదని అన్నారు.

# మరో ట్వీట్‌తో
# మళ్లీ ట్రెండింగ్‌లోకి జితేందర్ రెడ్డి..

## ఈసారి డైరెక్టుగానే చెప్పేశారు..!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:**
బీజేపీ సీనియర్ నేత ఏపీ జితేందర్ రెడ్డి ఈ మధ్య తన ట్వీట్లతో హాట్ టాపిక్‌గా మారారు. తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు తెరలేపుతున్నారు. మొన్నే.. ఓ వ్యక్తి గేదె తోకను పట్టుకుని వెనక భాగంలో తన్నుతూ టక్కులోకి ఎక్కిస్తున్న వీడియోను ట్వీట్ చేస్తూ... బీజేపీ నేతలకు ఇలాంటి ట్రీట్‌మెంట్ అవసరం అంటూ క్యాప్షన్ కూడా ఇచ్చారు. ఈ ట్వీట్ అటు బీజేపీ శ్రేణులతో పాటు తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా దుమారం రేపింది. అయితే.. జితేందర్ రెడ్డి ఆ ట్వీట్‌ను.. ఎవరిని దృష్టిలో పెట్టుకుని ఈ ట్వీట్ చేశారు అన్నది తీవ్ర చర్చనీయాశంగా మారింది. మొదట పార్టీ నాయకత్వానికి ఇలాంటి ట్రీట్ మెంట్ అవసరం అని రాసి.. కాసేపటికి మళ్లీ దాన్ని డిలీట్ చేసి.. రాష్ట్ర నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్న వారికి ఇలాంటి ట్రీట్‌మెంట్ కావాలంటూ రాసుకొచ్చారు. కాగా.. అందులో మొదటిది బండి సంజయ్ టార్గెట్‌గా ఉందని అనుకోగా.. ఆ తర్వాత పెట్టింది మాత్రం ఈటల, కోమటిరెడ్డిని దృష్టిలో పెట్టుకునే చేసినట్టు తెలిసింది.కాగా.. ఇప్పుడు మరో ట్వీట్ చేశారు జితేందర్ రెడ్డి. అయితే.. ఇందులో మాత్రం ఇన్‌డైరెక్టుగా కాకుండా.. నేరుగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గురించి చెప్పుకొచ్చారు. అయితే.. ఆయన మాట్లాడిన వీడియోతో పాటు.. రఘునందన్ గురించి తన మనసులో ఉన్న మాటను బయటపెట్టేశారు జితేందర్ రెడ్డి. రఘునందన్ తన ప్రత్యర్థిపై కేవలం గాలి మాటలతో కాదు.. ఫక్తు ఆధారాలతో విరుచుకుపడుతుంటారని బీజేపీ శ్రేణులు చెప్తుంటారు. తన మాటల తూటాలతో ప్రత్యర్థికి చెమటలు పట్టించే రఘునందన్ రావు జాతీయ అధికార ప్రతినిధి చేయాలని.. తన అభిప్రాయాన్ని ట్వీట్‌తో చెప్పుకొచ్చారు. ఈ ట్వీట్‌ను బీఎల్ సంతోష్, అమిత్ షా, జేపీ నడ్డాలకు ట్యాగ్ చేశారు.



# మస్తు తిన్నరు..
## 6 నెలల్లో 72 లక్షల బిర్యానీలు ఆంఫట్..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 1:**
బిర్యానీ రాజధానిగా హైదరాబాద్‌కు పేరున్న విషయం తెలిసిందే. బిర్యానీ పట్ల హైదరాబాదీలకు ఉన్న మక్కువ మరోమారు తేటతెల్ల మైంది. గత ఆరు నెలల్లోనే ఏకంగా 72 లక్షల బీర్యానీలు లాగించేశారు జంటనగరాల వాసులు. స్విగ్గీ ఆన్‌లైన్‌లో ఈ ఏడాది 6 నెలల్లో72 లక్షల బిర్యానీలు డెలివరీలు ఇచ్చినట్లు తాజాగా వెల్లడించడంతో విషయం టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.గత గత 12 నెలల్లో ఏకంగా 150 లక్షల బిర్యానీలు ఆర్డర్ ఇచ్చిందట. ఈ మేరకు స్విగ్గీ పబ్లిక్ డేటా వెల్లడించింది. దేశ వ్యాప్తంగా ప్రతి 5 ఆర్డర్‌లలో హైదరాబాద్ బిర్యానీ ఒకటి ఉండటం మరో విశేషం. వీటిల్లో దాదాపు 9 లక్షల ఆర్డర్‌లతో దమ్ బిర్యానీ టాప్ ప్లేస్‌లో రాజ్యమేలుతోంది. బిర్యానీ రైస్‌కు 7.9 లక్షల ఆర్డర్లు, ఇతర బిర్యానీలు 5.2 లక్షల మందికి పైగా ఆర్డర్ చేశారు.

హైదరాబాద్ నగరంలో దాదాపు 15,000పైగా రెస్టారెంట్లు బిర్యానీ రుచులు అందిస్తున్నాయి. ముఖ్యంగా కుకట్‌పల్లి, మాదాపూర్, అమీర్‌పేట్, బంజారాహిల్స్, కొత్తపేట్, దిల్‌సుఖ్‌నగర్‌లలో బిర్యానీ రెస్టారెంట్లు అధిక సంఖ్యలో ఉన్నాయి. హైదరాబాదీ దమ్ బిర్యానీకి కూకట్‌పల్లి ఫేమస్. ఆ తర్వాతి స్థానాల్లో మాదాపూర్, బంజారా హిల్స్, గచ్చిబౌలి, కొండాపూర్ ఉన్నాయి.

## వీళ్లు మారరు.... టీ కాంగ్రెస్‌లో మరో దుమారం ..
# రేవంత్ ఫోటోను తీసేసిన కోమటిరెడ్డి ..!

**ఇయ్యాల్టి న్యూస్, ఖమ్మం, జూలై 1:**
రాహుల్ గాంధీ సభకు ప్రచారం కోసం కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీల్లో రేవంత్ రెడ్డి ఫోటోను వాడకపోవడం వివాదాస్పదం అవుతోంది. పీసీసీ ప్రెసిడెంట్ ఫోటోను ఉద్దేశపూర్వకంగా వేయలేదన్న చర్చ కాంగ్రెస్‌లో సాగుతోంది. తెలంగాణ కాంగ్రెస్ వివాదాలు నివురు గప్పిన నిప్పులా ఉన్నాయని తరచూ బయటపడుతోంది. తాజాగా రాహుల్ గాంధీ ఖమ్మం బహిరంగసభలో ప్రసంగించేందుకు రేపు రెండో తేదీన వస్తున్నారు. ఇందు కోసం కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నారు. ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఇందు కోసం ప్రచారం చేస్తున్నారు. ఆయన తరపున సోషల్ మీడియాలోనూ ప్రచారం చేస్తున్నారు. ఇలా ఓ పోస్టర్ ను కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. అయితే అందులో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఫోటో లేకపోవడం వివాదాస్పదం అవుతోంది. టీ పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డిని చేయడం కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఇష్టం లేదు. రేవంత్ కు పదవి ఇచ్చిన తర్వాత చాలా కాలం పాటు ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. ఈ కారణంగా ఆయనకు రెండు సార్లు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. మునుగోడు ఉపెన్నికల సందర్భంగా బీజేపీ తరపున పోటీ చేసిన సోదరుడు రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా పని చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. బీజేపీలో చేరుతారన్న ప్రచారం కూడా విస్తృతంగా జరిగింది. అయితే కర్ణాటక ఎన్నికల తర్వాత ఆయన మనసు మార్చుకున్నారు.

### ఇటీవల రేవంత్‌తో కలిసి




### పని చేస్తున్నట్లుగా ప్రకటనలు

కాంగ్రెస్ లోనే ఉంటానని.. రేవంత్ రెడ్డితో సహా ఎవరితోనూ విభేదాల్లేవని చెబుతున్నారు. కలిసి పని చేస్తామని ప్రకటిస్తున్నారు. ఇటీవల పలు సందర్భాల్లో .. రేవంత్ రెడ్డితో కలిసి కనిపించారు. కాంగ్రెస్ పార్టీలో చేరికల అంశంపై మాట్లాడేందుకు రేవంత్ రెడ్డి కూడా ఆయన ఇంటికి వెళ్లారు. అంతా బాగుందనుకుంటున్న సమయంలో పార్టీ పరంగా వేస్తున్న పోస్టర్లలో... టీ పీసీసీ చీఫ్ ఫోటోను తీసేయడం వివాదాస్పదం అవుతోంది.

### ఎలాంటి దుమారం రేగుతుందో ?

కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి తెలియకుండా ఇలాంటి పోస్టర్లు రెడీ చేసే చాన్స్ ఉండదని.. ఆయనే ఉద్దేశపూర్వకంగా తీయించారని కాంగ్రెస్ లోని ఓ వర్గం చెబుతోంది. లేకపోతే... మొదటి ప్రయారిటీగా టీ పీసీసీ చీఫ్ ఫోటోను వేస్తారని ఇప్పటికీ ఆయనను టీ పీసీసీ చీఫ్‌గా గుర్తించడానికి కోమటిరెడ్డి రెడీగా లేరన్న వాదన వినిపిస్తోంది. అందుకే ఫోటో వేయనివ్వలేదంటున్నారు. ఈ అంశం కాంగ్రెస్ లో ఎలాంటి దుమారం రేపుతుందో చూడాల్సి ఉంది..

NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

# తల్లి బట్టలుతుకుతోన్న బకెట్లో పడి ..రెండేళ్ల చిన్నారి మృతి

**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 1:** సోందేపల్లిలో ఇయ్యాల శనివారం విషాదం చోటుచేసుకుంది. సాయినగర్‌లో ప్రమాదవశాత్తు బకెట్‌లో పడి రెండేళ్ల చిన్నారి చరిత మృతి చెందింది. ఇంటి పక్కనే ఉన్న ఒక పెద్ద బకెట్లో బట్టలు ఉతకడానికి చిన్నారి తల్లి నీళ్లు ఉంచింది.

బట్టలు ఉతకడం ఆపేసి పని మీద తల్లి ఇంట్లోకి వెళ్లిన సందర్భంలో ఆ చిన్నారి ఆడుకుంటూ నీటి బకెట్ వద్దకు వచ్చింది. అనంతర బకెట్లో జారీ పడింది. తల్లి గమనించక పోవడంతో తనువు చాలించింది. ఈఘటన స్థానికంగా కలకలం రేపింది. బుడిబుడి నడకలతో తమ కళ్ల ముందు ఆడుకుంటున్న చిన్నారి ఇలా క్షణాల్లో అర్థాంతరంగా చనిపోవడాన్ని చిన్నారి తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. చిన్నారి చరిత మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.





# మహారాష్ట్రలో రన్నింగ్ బస్సులో మంటలు..

## 25 మంది సజీవ దహనం

**ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, జూలై 1:** మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రన్నింగ్ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 25 మంది బస్సులోనే సజీవదహనమయ్యారు. ఈ ఘటనలో మరో 8 మందికి తీవ్ర గాయాలవ్వగా.. క్షతగాత్రులను హుటాహుటిన సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అగ్నిప్రమాదం సమయంలో బస్సులో 33 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. బస్సు మహారాష్ట్రలోని యావత్మాల్ నుంచి పుణె వెళ్తుండగా బుల్దానాలోని సమృద్ధి మహామార్గ్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మంటలకు బస్సు పూర్తిగా కాలి బూడిదైంది. శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. హఠాత్తుగా టైర్ పేలడంతో బస్సు పల్టీ కొట్టిందని, ఈ సమయంలో బస్సులో మంటలు చెలరేగినట్లు సమాచారం. బస్సు డ్రైవర్ ప్రమాదం నుంచి బయటపడినట్లు తెలుస్తోంది. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లలో వెంటనే బుల్ధానా సివిల్ హాస్పిటల్‌కు పోలీసులు తరలించారు. మరణించినవారి మృతదేహాలను కూడా పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు గుర్తించి వారి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అగ్నిప్రమాదంతో బస్సు నుంచి మంటలు ఎగిసిపడ్డాయి. దీని నుంచి వచ్చిన దట్టమైన పొగలు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో స్థానికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు.



కాగా.. మహారాష్ట్రలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ తో పాటు పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



# బనానా పానీపూరీ..!!

## భయపడుతూనే గుటకలేస్తున్న నెటిజన్లు

**ఇయ్యాల్టి న్యూస్, వెడ్ డెస్క్, జూలై 1:**
పానీపూరీ అంటే ఇష్టపడని వారుండరు. చిన్నపెద్దా ఎంతో ఇష్టంగా ఈ స్ట్రీట్ పుడ్‌ను తింటారు. సాయంత్రం అయిందంటే చిన్నా పెద్దా అంతా పానీపూరీ బండి చుట్టూ చేరతారు. అందుకే కస్టమర్లను ఆకర్షించేందుకు రకరకాల వెరీటీల్లో పానీపూరీ చేస్తుంటారు పానీపూరి స్టాల్ ఓనర్లు. అలాంటి ప్రయత్నమే చేశాడు ఓ వ్యాపారి. పానీపూరీ అంటే ఇష్టపడని వారుండరు. చిన్నపెద్దా ఎంతో ఇష్టంగా ఈ స్ట్రీట్ పుడ్‌ను తింటారు. సాయంత్రం అయిందంటే చిన్నా పెద్దా అంతా పానీపూరీ బండి చుట్టూ చేరతారు. అందుకే కస్టమర్లను ఆకర్షించేందుకు రకరకాల వెరీటీల్లో పానీపూరీ చేస్తుంటారు పానీపూరి స్టాల్ ఓనర్లు. అలాంటి ప్రయత్నమే చేశాడు ఓ వ్యాపారి. పానీపూరిలో స్టఫ్ కోసం బంగాళదుంపలు, టమోటాలు, బఠానీలు, కొత్తిమీరను వేసిచేయడం సహజం. కానీ ఇక్కడ ఈ వ్యక్తి మాత్రం పానీపూరీలో ఆలూకి బదులు అరటిపండును ఉపయోగించాడు. దాన్ని కొందరు కస్టమర్లు కూడా లొట్టలేసుకుంటూ ఆస్వాదిస్తుంటే.. కొందరు మాత్రం తినాలనే ఉంది కానీ ఆ తర్వాత ఏమౌతుందో అంటూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఆ పానీపూరీ చేసే వ్యక్తి అరటిపండు, శెనగలు, మసాలా దినుసులు, పచ్చి కొత్తిమీర వేసి కస్టమర్స్‌కి అందిస్తున్నాడు. దీన్ని చూసిన నెటిజన్లు కూడా రకరకాలుగా స్పందిస్తున్నారు.

# తిరుమల శ్రీవారి దర్శనానికి ... ఒక రోజు వెయిటింగ్

**ఇయ్యాల్టి న్యూస్, తిరుమల, జూలై 1:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమల కు చేరుకుంటున్నారు. గోవిందా నామస్మరణతో తిరుమలగిరులు మారుమ్రోగుతున్నాయి. భక్తుల రద్దీతో తిరుమలలోని కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయాయి. టీబీసీ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ ఆలయ అధికారులు వెల్లడించారు.




నిన్న స్వామివారిని 73,572 మంది భక్తులు దర్శించుకోగా 29,448 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.73 కోట్లు వచ్చిందని వివరించారు. కాగా...గురు పౌర్ణమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో జులై 3న గరుడసేవజరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# గ్రూప్4లో 'బలగం' సినిమాపై ప్రశ్న!...

## నాలుగు ఆప్షన్‌ను జత చేయాలంటూ..?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , జూలై 1:** తెలంగాణలో ఇయ్యాలటీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్–4 పరీక్ష జరుగిన విషయం తెలిసిందే. అయితే ఈ పరీక్షలో 'బలగం' సినిమాపై ఒక ప్రశ్న అడిగారు. దర్శకుడు, నిర్మాత, సంగీత దర్శకుడు, కొమురయ్య పాత్ర గురించి నాలుగు ఆప్షన్స్‌ను ఇచ్చి, వాటిని జత చేయాలంటూ ప్రశ్న ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇలా బలగం సినిమా గురించి ప్రశ్న అడగడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల నిర్వహించిన కానిస్టేబుల్ పరీక్షలో కూడా ఒక ప్రశ్న ఇచ్చారు. 2023లో ఒనికో ఫిలిమ్స్ అవార్డుల్లో 'బలగం' సినిమాకి ఏ విభాగంలో పురస్కారం లభించింది? అనే ప్రశ్నను ఇచ్చారు. అప్పుడు దీని గురించి దర్శకుడు వేణు యెల్దండి ట్విటర్‌లో పోస్ట్ చేశాడు.

అయితే ఇలా సినిమా గురించి పదే పదే ప్రశ్నలు అడగడం సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. ఇక బలగం విషయానికి వస్తే.. సైలెంట్‌గా రిలీజై ప్రతి మనసునూ తాకిన సినిమా ఇది. తెలంగాణ పల్లెను, మట్టిని, మనుషులను




ఆవిష్కరించింది. థియేటర్లలో, ఓటీటీలో సూపర్ హిట్ అయింది. ఊర్లలో జనమంతా కలిసి కన్నీళ్లు పెట్టుకుంటూ ఈ సినిమా చూశారు. గ్రామాల్లో తెరలు కట్టుకుని చూసే 90ల నాటి పరిస్థితులు ఈ సినిమాతో మళ్లీ కనపిపించాయి.



# ఇదెక్కడి ఆచారం..

## సమాధులు తవ్వి శవాలపై నీళ్లు చల్లుతున్నారు ..!!

# ఎందుకో తెలిస్తే షాకే..?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 1:**
వర్షాలు కురవడం ఆలస్యం అయితే వానదేవుడ్ని ప్రార్థిస్తూ పూజలు చేస్తారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకంగా వారి వారి ఆచార సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహిస్తారు. వర్షాలు సమయానికి సమృద్ధిగా కురవాలని కొంత మంది కప్పల పెళ్లిళ్లు చేస్తే, మరి కొంత మంది గ్రామ దేవతలకు పూజలు చేస్తుంటారు.వర్షాలు కురవడం ఆలస్యం అయితే వానదేవుడ్ని ప్రార్థిస్తూ పూజలు చేస్తారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకంగా వారి వారి ఆచార సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహిస్తారు. వర్షాలు సమయానికి సమృద్ధిగా కురవాలని కొంత మంది కప్పల పెళ్లిళ్లు చేస్తే, మరి కొంత మంది గ్రామ దేవతలకు పూజలు చేస్తుంటారు. కానీ కర్ణాటకలోని ఓ గ్రామ ప్రజలు పాటించే ఆచారాన్ని చూస్తే మాత్రం అందరికి ఒకింత భయం పుట్టుకొస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. వీరు వర్షాల కోసం ఓ వింత ఆచారాన్ని ఫాలో అవుతున్నారు. ఏకంగా సమాధులను తవ్వి శవాలను శాంతింపజేసేందుకు నీటిని పంపింగ్ చేస్తున్నారు. ఈ పద్ధతిని అనుసరిస్తే పది రోజుల్లోనే వర్షాలు కురుస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని విజయపుర జిల్లాలోని కలకేరి గ్రామ ప్రజలు ఈ వింత ఆచారాన్ని కొన్నేళ్లుగా ఆచరిస్తున్నారు. ఆచారంలో భాగంగా ప్రజలు ఓ నీళ్ల ట్యాంకర్? తీసుకుని ఊర్లో ఉన్న స్మశానానికి వెళ్తారు. అక్కడ గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేసి సమాధులు తవ్వుతారు.

# వర్షాకాలం సమావేశాలకు రెడీ..

## ఆ బిల్లులపై బాహాబాహీ తేల్చుకోనున్న కేంద్రం, విపక్షాలు..

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 1:**
వర్షాకాలం సమావేశాలకు సమయం అసన్నమైంది. ఈ మేరకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ట్విట్టర్ వేదికగా సమావేశం తేదీలను ప్రకటించారు. ఇదిలా ఉండగా.. నూతన పార్లెమంట్‌లో జరిగే ఈ తొలి సమావేశాల్లోనే పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టాలనే యోచనలో కేంద్రం



ఉంది.అయితే ఈ వర్షాకాలపు సమావేశాల్లోనే ఉమ్మడి పౌర స్మృతి బిల్లు, దేశ రాజధాని ఢిల్లీ ప్రభుత్వ సవరణ ఆర్డినెన్స్‌కు చట్ట రూపం ఇచ్చేందుకు మరో బిల్లును ప్రవేశపెట్టవచ్చు, నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ బిల్లు వంటి పలు కీలక బిల్లులను తీసుకొచ్చే యోచనలో కేంద్ర ప్రభుత్వముంది.ఇదిలా ఉండగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే 28న ప్రారంభించిన నూతన పార్లమెంట్ భవనంలో జరిగే ప్రప్రథమ సమావేశాలు ఇవే కావడం విశేషం.

# భార్యకు భర్త వీర్యానికి బదులు మరొకరి వీర్యం..

## చివరికి రూ.1.5 కోట్లు..!

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 1:** కృత్రిమ గర్భధారణ కోసం ఆస్పత్రికి వెళ్లిన దంపతులకు చేదు అనుభవం ఎదురైంది. అసిస్టెడ్ రీ ప్రొడక్టివ్ టెక్నాలజీ ద్వారా సంతానం పొందే ప్రయత్నంలో భాగంగా భర్త వీర్యానికి బదులు మరొకరి వీర్యాన్ని ఉపయోగించారు. దీంతో సదరు దంపతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.

కృత్రిమ గర్భధారణ కోసం ఆస్పత్రికి వెళ్లిన దంపతులకు చేదు అనుభవం ఎదురైంది. అసిస్టెడ్ రీ ప్రొడక్టివ్ టెక్నాలజీ ద్వారా సంతానం పొందే ప్రయత్నంలో భాగంగా భర్త వీర్యానికి బదులు మరొకరి వీర్యాన్ని ఉపయోగించారు. దీంతో సదరు దంపతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. తమకు జరిగిన అన్యాయానికి న్యాయపోరాటం చేపట్టారు. ఫలితంగా ఆ ఆస్పత్రి బాధితులకు కోటిన్నర పరిహారం చెల్లించుకుంది. ఈ ఘటన ఢిల్లీలో చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది.బాధిత జంట అసిస్టెడ్ రిప్రోడక్టివ్ టెక్నిక్‌తో సంతానభాగ్యం పొందేందుకు సదరు ఆసుపత్రిని ఆశ్రయించారు. ఫలితంగా వారికి 2009లో వారికి కవలలు జన్మించారు.



ఆ తరువాత శిశువులకు డీఎన్‌ఏ పరీక్ష నిర్వహించగా వారి తండ్రి మరొకరని తేలింది. దీంతో, ఆసుపత్రి వారి పొరపాటు వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో తీవ్ర మనోవేదనకు గురైన దంపతులు న్యాయపోరాటం ప్రారంభించారు. తమకు సదరు ఆసుపత్రి 2 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ లో ఫిర్యాదు చేశారు. దీనిపై కొన్నేళ్ల పాటు సుదీర్ఘ విచారణ జరిగింది. ఈ కేసుపై తాజాగా వారికి అనుకూలంగా తీర్పు వెలువడింది. బాధిత దంపతులకు కోటిన్నర పరిహారం చెల్లించాలంటూ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఎన్‌సీడీఆర్‌సీ ఆదేశించింది. కృత్రిమ గర్భధారణ విధానాల సాయంతో జన్మించిన శిశువు డీఎన్‌ఏ ప్రొఫైల్ తయారు చేసి ఇచ్చేలా నిబంధనలు రూపొందించాలని ఈ సందర్భంగా కమిషన్ అభిప్రాయం వ్యక్తం చేసింది.

# ఇక కారులో ఎగిరిపోవచ్చు..

## ప్రపంచంలోనే తొలి ఎగిరే కారుకు క్లియరెన్స్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ , జూలై 1: ప్రపంచంలోనే తొలి ఎగిరే కారుకు అమెరికా ప్రభుత్వం ఆమోదం తెలిపింది.



కాలిఫోర్నియాకు చెందిన అలీఫ్ ఏరోనాటిక్స్ కంపెనీ తయారు చేసిన 'మాడల్ ఏ' కారు రోడ్డుపైనా నడువగలదు.. గాలిలో ఎగురగలదు.ఒక్కసారి ఫుల్ చార్జింగ్ చేస్తే 177 కిలోమీటర్ల వరకు గాలిలో ప్రయాణించొచ్చు. అదే రోడ్డు మీద అయితే 322 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనమైన ఈ కారు ధర రూ.2.46 కోట్లు అంట....

# ఆధార్ - పాన్ కార్డ్ లింక్‌పై..

## ఐటీ శాఖ కీలక ప్రకటన

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూలై 1:**
ఆధార్ ను పాన్ కార్డ్‌తో లింక్ చేసుకోవడానికి నిన్నటితో గడువు ముగిసింది. అయితే నిన్న చివరి రోజు కావడంతో ఆధార్ ను లింక్ చేసుకోవడానికి ఆన్ లైన్ లో ప్రజలు పోటెత్తారు. దీంతో చాలా మందికి చలాన్ పేమెంట్, డాక్యుమెంట్ల లింకింగ్ లో సమస్యలు తలెత్తాయి. మరోవైపు ఆధార్, పాన్ కార్డ్ లింక్ కు డెడ్ లైన్ ను పెంచుతారని పలువురు భావించినప్పటికీ... ఐటీ శాఖ మాత్రం గడువును పెంచలేదు. అయితే ఐటీ శాఖ ఒక కీలక ప్రకటన చేసింది.




చలాన్ డౌన్ లోడ్ చేసుకోవడంలో చాలా మంది ఇబ్బంది ఎదుర్కొన్నట్టు తమ దృష్టికి వచ్చిందని ఐటీ శాఖ తెలిపింది. చలాన్ కోసం చెల్లింపులు పూర్తి చేసిన వారు ఐటీ వెబ్ సైట్ లో లాగిన్ అయి... ఈ–పే ట్యాక్స్ సెక్షన్ లో చెల్లింపు పూర్తయిందా? లేదా? అనే విషయాన్ని తెలుసుకోవచ్చని సూచించింది. అందులో పేమెంట్ పూర్తయినట్టు చూపిస్తే... ఆధార్, పాన్ లింక్ చేసుకోవచ్చని తెలిపింది. చెల్లింపు పూర్తయిన వారి రిజిస్టర్డ్ ఈమెయిల్ కు చలాన్ కు సంబంధించిన రశీదు కాపీ వస్తుందని చెప్పింది. చెల్లింపు పూర్తయినప్పటికీ... ఆధార్, పాన్ లింక్ ప్రక్రియ పూర్తి కాకపోతే అలాంటి వాటిని ఐటీ శాఖ పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపింది. ప్రత్యేకంగా చలాన్‌ను డౌన్ లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదని చెప్పింది.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## క్యూట్‌నెస్ ఓవర్ లోడెడ్..
# పోరల పరిస్థితి ఏంది...

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:**
బన్నీవాక్స్ ఈమె అసలు పేరు వర్షినీ.. బన్నీవాక్స్ పేరుతో వీడియో లు చేస్తూ టిక్ టాక్ లో మంచి పేరు సంపాదించుకున్నది ఈ ముద్దుగుమ్మ. అంతే కాకుండా ఒక సినిమాలో హీరోయిన్ గా చేసింది. అంతే కాదు ఎప్పటికప్పుడు ఫోటోస్ షేర్ చేస్తూ సోషల్ మీడియాలో సందడి చేస్తూ ఉంటుంది ఈ భామ.





## ఆ స్టార్ హీరో కొడుకు కృతి శెట్టిని వేదిస్తున్నాడట..
# పదే పదే ఫోన్ చేసి...?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:**
చిన్న వయసులోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకులను ఆకట్టుకున్న బ్యూటీ కృతిశెట్టి. సుకుమార్ ప్రియ శిష్యుడు బుచ్చిబాబు సన దర్శకత్వం వహించిన ఉప్పెన సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ మంగుళూరు బ్యూటీ. తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుంది. ఉప్పెన సినిమా సక్సెస్ తర్వాత ఈ అమ్మడికి వరుస సినిమాలు క్యూ కట్టాయి. ఉప్పెన సినిమా తర్వాత వచ్చిన శ్యామ్ సింగరాయ్ సినిమా కూడా హిట్ అయ్యింది. నాని హీరోగా నటించిన ఈ సినిమాలో కృతి శెట్టి తో పాటు సాయి పల్లవి కూడా నటించింది. ఆ తర్వాత అక్కినేని హీరోలు నాగార్జున, నాగ చైతన్య నటించిన బంగార్రాజు సినిమాలో నటించింది. ఈ మూవీతో హ్యాట్రిక్ హిట్ అందుకుంది. ఇలా ఈ అమ్మడు చేసిన మూడు సినిమాలు హిట్ అవ్వడంతో ఈ ముద్దుగుమ్మకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి.ఇదిలా ఉంటే ఈ అమ్మడిని ఓ స్టార్ హీరో కొడుకు వేదిస్తున్నాడట. అతను ఎక్కడికి వెళ్తే తనను అక్కడికి రమ్మని ఫోన్



చేసి విసిగిస్తున్నాడట. ఇటీవల అతడి పుట్టిన రోజు న షూటింగ్ వదిలేసి రావాలని ఫోన్ చేసి విసిగించాడట. అతను తనను ఇబ్బందిపెడుతున్నడని.. పదే పదే ఫోన్ చేసి వేధిస్తున్నాడని తెలిపింది కృతి శెట్టి.

## చూసి మూర్చాలే.....



### ఖతర్నాక్ ఫోజులతో స్టార్ యాంకర్.. వైరల్ అవుతున్న రష్మీ గౌతమ్ లేటెస్ట్ పిక్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:** యాంకర్ రష్మీ గౌతమ్ ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. జబర్దస్త్ కామెడీ షో రెండు తెలుగు రాష్ట్రాలు ప్రజలకు మరింత దగ్గరైంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ యాంకరమ్మ మరో వివాదంలో ఇరుక్కుంది. స్వతహాగా రష్మీకి జంతువులు అంటే అమితమైన ప్రేమ... అప్పుడప్పుడు సోషల్ మీడియాలో ఈమె చేసే పోస్ట్ లు కాంట్రవర్సీలకు దారితీస్తుంటాయి.

# మెగా ప్రిన్స్ బారసాల..అతిథులకు సర్‌ప్రైజ్ గిఫ్ట్స్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:**
రామ్‌చరణ్–ఉపాసన దంపతులకు జూన్ 20న మంగళవారం పండంటి పాప జన్మించిన విషయం తెలిసిందే. దీంతో మెగా కుటుంబంలోకి దాదాపు పదకొండేళ్ల విరామం తరువాత లిటిల్



ప్రిన్సెస్ అడుగు పెట్టింది. ఉపాసన ప్రెగ్నెంట్ అనే విషయం తెలిసిన దగ్గరి నుంచి మెగా కుటుంబంలో సంబరాలు మొదలు కావడం తెలిసిందే. పాప పుట్టాక ఆ క్షణం నుంచి మెగా ఇంట సంబరాలు అంబరాన్నంటాయి. చిరంజీవి ఆనందానికి ఆకాశమే హద్దుగా మారింది.
ఉపాసన డెలివరీ సమయంలో అపోలో హాస్పిటల్ ఆవరణలో మెగా ఫ్యాన్స్ చేసిన హంగామా అంతా ఇంతా కాదు. పాప పుట్టిందని తెలియగానే అభిమానులు స్వీట్లు పంచుతూ టాపాసులు సేలుస్తూ చాలా మందికి ప్రత్యేకంగా బహుమతులు కూడా అందజేశారు. ఇదిలా ఉంటే ఈ శుక్రవారం మెగా కుటుంబం మెగా ప్రిన్సెస్ బారసాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదే సందర్భంగా పాపుకు ప్రత్యేకంగా ఉండేలా ప్రత్యేకమైన పేరుని పెట్టారు.
పాపుకు క్లీంకార కొణిదెల అని నామకరణం చేశారు. ఈ పేరుని లలితా సహస్రనామం నుంచి తీసుకున్నామని నామకరణం సందర్భంగా వెల్లడించారు. –ఆధ్యాత్మిక మేల్కొల్పుని కలిగించే శుద్ధమైన శక్తిని, పరివర్తనని ఈ పేరు సూచిస్తుందని, మా చిన్న యువరాణీ ఈ లక్షణాలన్నింటినీ తన వ్యక్తిత్వంలో ఇముద్చుకుంటూ పెరుగుతుందని మేమంతా నమ్ముతున్నాం– అంటూ చిరు ట్వీట్ చేశారు. శుక్రవారం అట్టహాసంగా జరిగిన నామకరణ మహోత్సవంలో సినీరంగ,రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హాజరైన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన బహుమతుల్ని మెగా ఫ్యామిలీ అందజేసింది. ప్రతి ఒక్కరికి ఖరీదైన పట్టుచీరతో పాటు గాజులు, గోల్డ్ కాయిన్‌ని బహుమతులుగా అందజేశారు. బారసాల ఫంక్షన్‌కు సంబంధించిన వీడియోలు, బారసాల ఇన్విటేషన్, ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. పాప పుట్టిన నేపథ్యంలో రామ్ చరణ్ కొన్ని రోజుల పాటు షూటింగ్‌లకు బ్రేకివ్వనున్నారని తెలిసింది.

## సెక్స్‌పై మృణాల్
# ఓపెన్ టాక్..
### ఇంట్లోనే అలా చేయాలట!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:**
మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలో నటించిన లస్ట్ స్టోరీస్ – 2 వెబ్ సిరీస్ ఇటీవలె ఓటీటీలో విడుదలైంది. లస్ట్, సెక్స్ పైన తన అభిప్రాయాన్ని, ఈ అంశాల పట్ల యువతలో ఉండాల్సిన అవగాహన గురించి మృణాల్ తాజాగా మీడియాతో పంచుకున్నారు. లస్ట్, సెక్స్ అనే సున్నితమైన అంశాల గురించి ఇంట్లో చర్చించగలిగితే పిల్లలకు వాటిపై ఓ అవగాహన వస్తుందని మృణాల్ ఠాకూర్ అభిప్రాయపడింది. దీని వల్ల బయట నుంచి వచ్చే తప్పుడు సమాచారం వారిపై ప్రభావం చూపదంటూ చెప్పుకొచ్చారు.



### గుండెపోటుతో టాలీవుడ్ యువనటుడు దుర్మరణం..
# మూవీ విడుదలకు ముందే విషాదం..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:** ‘పెళ్లిచూపులు’ , ‘ఈ నగరానికి ఏమైంది’ ఫేమ్ తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తోన్న ‘కీడా కోలా’ మూవీ టీజర్ రెండు రోజుల క్రితమే విడుదలైన సంగతి తెలిసిందే. ఈ మూవీ విడుదలవకముందే కీలక పాత్రలో నటించిన హరికాంత్ (33) హఠాన్మరణం చెందారు. ఇయ్యాల ఉదయం హఠాత్తుగా గుండె పోటు రావడంతో ఆయన మృతి చెందినట్లు వంశీ కాకా ట్విటర్ వేదికగా వెల్లడించారు. యువ నటుడు హరికాంత్ మృతిపట్ల చిత్ర బృందంతోపాటు పలువురు సినీ సెలబ్రెటీలు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు.
కాగా థియేటర్ ఆర్టిస్టుగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు హరికాంత్ సినిమాల్లో నటిస్తూ ఇప్పుడిప్పుడే గుర్తింపు దక్కించుకుంటున్నాడు. పలు సినిమాల్లోనూ చిన్న చిన్న పాత్రల్లో నటించాడు. ప్రస్తుతం ‘కీడా కోలా’లో ఓ కీలక పాత్రలో హరికాంత్ నటిస్తున్నాడు. రెండు రోజుల క్రితం



విడుదలైన టీజర్‌లోనూ హరికాంత్ షాట్ చూడొచ్చు. క్రైం కామెడీ థ్రిల్లర్‌గా కీడా కోలా మువీని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే.

## అరుణాచలేశ్వరుని సన్నిధిలో
# రజనీ ప్రత్యేక పూజలు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:** సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్న కామెడీ యాక్షన్ డ్రామా జైలర్ మూవీలో నటిస్తున్నారు. తమన్నా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలోని కీలక పాత్రల్లో కన్నడ స్టార్ హీరో పునీత్ రాజ్ కుమార్, జాకీష్రాఫ్, రమ్యకృష్ణ, మిర్నీ మీనన్, మెగా బ్రదర్ నాగబాబు నటిస్తున్నారు. కథకు కీలకమైన అతిథి పాత్రలో మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ కనిపించనున్నారు.
బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో నటించనున్న ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఇక ఈ మూవీతో పాటు రజనీ ఆయన కుమార్తె సౌందర్య రజనీకాంత్ రూపొందిస్తున్న –లాల్ సలామ్–లో కీలక



అతిథి పాత్రలో నటిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ జరుగుతోంది. ఈ సందర్భంగా తిరువణ్ణామలైలోని అరుణాచలేశ్వరుని రజనీ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.




## సోషల్ మీడియాలో హీట్...
### పెంచేసిన హైదరాబాదీ పోరీ ‘ఫరియా’.

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:** హైదరాబాదీ బ్యూటీ ఫరియా అబ్దుల్లా.. ఒకే ఒక్క సినిమాతో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. జాతిరత్నాలు సినిమాతో ఫరియా అబ్దుల్లాకు మంచి గ్లామరస్ తారగా గుర్తింపు వచ్చింది.
ఇక సోషల్ మీడియా ఫాలోయింగ్ లోను ఈ అమ్మడు దూసుకుపోతుంది. హాట్ ఫోటోస్ తో కుర్రకారును ఉర్రుతలూగిస్తుంది.తాజాగా పోస్ట్ చేసిన ఫొటోస్ అయితే నెక్స్ట్ లెవల్ అంటున్నారు ఫ్యాన్స్..

## సెకండ్ హజ్బెండ్‌కూ రుక్సానా డైవర్స్...
# 13 ఏళ్ల బంధం ఇక క్లోజ్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 1:**
17 ఏళ్లకే సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన నటి రుక్సార్ రెహమాన్ తన సినీ కెరీర్‌లో ఎన్నో హిట్ మువీల్లో నటించారు. రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కించిన సర్కార్ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చారు. అప్పటి నుంచి వరుస సినిమాలు, వెబ్ సిరీస్ చేస్తూ బిజీగా ఉంటోంది. తాజాగా విడుదలైన ది నైట్ మేనేజర్ వెబ్ సిరీస్‌లో రుక్సానా కీలకపాత్ర పోషించారు. నటి రుక్సర్ ప్రముఖ దర్శకుడు ఫరూక్ కమీర్‌ను రెండో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఐతే 13 ఏళ్ల తర్వాత రుక్సానా తన రెండో భర్త ఫరూఖ్ కబీర్‌తో విడిపోతున్నట్లు గత రెండు, మూడు రోజులుగా బాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి వీళ్ళిద్దరూ విడివిడిగా జీవిస్తున్నారు కూడా. ఇక ఆ వార్తలను నిజం చేస్తూ రుక్సార్ తాజాగా ఫరూఖ్‌తో విడిపోయినట్లు



వెల్లడించారు. పరస్పర అంగీకారం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని, విడాకులకు కూడా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838